వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024

## రాయచోటిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



రాయచోటి అన్నమయ్య జిల్లా ఏర్పాటిడప్పటినుంచి అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని రాయచోటిలో పారిశ్రామింగా అభివృద్ధి చేయాలని సిపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంకన్న గురువారం విజయవాడలో రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రావ్ ప్రసాదురెడ్డి, కలసి వినతి పత్రం అందజేసినట్లు అంకన్న తెలిపారు. రాయచోటి ప్రాంతంలో చాల మంది యువకులు ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులగా మిగిలారని ఈ ప్రాంతంలో పరిశ్రములు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మామిడి తోటలు ఉన్నాయని జ్యూస్ పరిశ్రములు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గురువారం ఆయన కార్యాలయంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కలిసి రూ.20లక్షలు చెక్కును అందజేశారు.

## వరద బాధితులకు బాసటగా అన్నమయ్య జిల్లా వాసులు

- రూ.34.45లక్షలు చెక్కును సీఎం సహాయ నిధికి అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

విజయవాడలో ఆకస్మిక వరదల వల్ల సంభవించిన నష్టం పూడ్చలేనిదని ఈ తరుణంలో ప్రకృతి వైపరిత్య బాధిత ప్రజలను ఆదుకొని వారి పునరావాసం కోసం బాసటగా నిలిచేందుకు అన్నమయ్య జిల్లాలోని పలువురు వ్యక్తులు, సంస్థలు తమ ఆర్థిక సాయాన్ని సీఎం సహాయ నిధికి అందజే శారు. రూ.34.45లక్షల చెక్కును సచివాలయంలో గురువారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సీఎం నారా చంద్రబాబునాయుడకు అందజేశారు.



**దాతల వివరాలు...** తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి శ్రీమతి కల్పన జయచంద్రారెడ్డి రూ.15లక్షలు, రాయచోటికి చెందిన శ్రీవిశ్వం ప్రభాకర్‌రెడ్డి రూ.5లక్షలు, సంబేపల్లె మండలం రాయచోటికి చెందిన నల్లగంగమ్మ తల్లి స్టోన్ క్రషర్స్ వారు రూ.5లక్షలు, డా.రామసుబ్బారెడ్డి రూ.5లక్షలు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మహ్మద్ మస్తాన్ హుసేన్ రూ.3లక్షలు, శారదా ఇంగ్లీష్ మీడియం హై స్కూలు వారు రూ.55వేలు, సరస్వతి ఈఎం స్కూలు వారు రూ.50వేలు, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల వారు రూ.20వేలు, పోతులూరి వీరబ్రహ్మేంద్ర విద్యామందిర్ ఉన్నత పాఠశాల వారు రూ.15వేలు, వెంకట్‌రెడ్డి రూ.5వేలు సాయం చేశారు.

## పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐజీ

: స్టేషన్ పరిసరాలు , రికార్డుల పరిశీలన : పోలీసు సిబ్బందికి సూచనలు ఇచ్చిన డిఐజీ

బద్వేలు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :

కర్నూలు రేంజ్ డిఐజీ కోయా ప్రవీణ్ బద్వేలు అర్బన్ పోలీసుస్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పచ్చని వాతావరణంలో విశాలమైన ప్రాంతంలో పోలీసుస్టేషన్ ఉండడం వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించడంపై డిఐజీ సంతృప్తి చెందారు. అనంతరం పోలీసుస్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ మధ్యకాలంలో జరిగిన క్రైం గురించి అదికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికేసులు నమోదు చేశారు. ఎన్ని పరిష్కరించారు. ఇంకా ఎన్ని పరిష్కంచాల్సి ఉంది వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ప్రజలతో ఎలా మమేకం కావాలనే అంశాలపై పలు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. అనంతరం అధికారులకు జరుగుతున్న పరిణామాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. పట్టణాలలో పోలీసు నిఘా పెంచి ఎలాంటి చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. మట్కా, జూదం, గంజాయిలాంటి వాటిపై ఉకు 2పాదం మోపి అలాంటివారిని శిక్షించేలా మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీరివెంట మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర, సీఐలు రాజగోపాల్, నాగభూషణం, ఎస్ఐలు ఉన్నారు.



## వరద సహాయక చర్యల్లో సిఎం పనితీరు అమోఘం



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

శాసనసభ్యుడు వరదరాజుల రెడ్డి గురువారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరద సహాయక చర్యల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు అమోఘమని, బుడమేరు పొంగి పొర్లటానికి అక్రమణలే కారణమని అన్నారు. సీఎం చంద్రబాబు పది రోజులు బస్సులో పడుకొని సహాయక చర్యల్లో స్వయంగా పాల్గొన్నారని అన్నారు. నిరంతరం అప్రమత్తతతో అధికారులచే పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేశారని చెప్పారు. ఒక్క వైసీపీ నేత కూడ వరద సహాయ చర్యలు చేసిన పాపాన పోలేదన్నారు. విజయవాడలో గడిచిన కొద్ది రోజులుగా వరదలకు దాదాపు 40శాతం మునకకు గురయ్యిందన్నారు. వరదకు 36 మంది మృతి చెందితే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరణాల సంఖ్య అధికంగా చెబుతున్నారని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పాలన సజావుగా సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి ఏనాడు ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని అన్నారు. నాగార్జున, శ్రీశైలం, పులిచింతల లాంటి ప్రాజెక్టులు కూడ జలకళ సంతరించుకున్నాయన్నారు. రాష్ట్రంలో వైసిపికి ఇక భవిష్యత్తు లేదన్నారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి అంతా శిలఫలకాలకే పరిమితం అయిందన్నారు. త్వరలో 15కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

## దస్త్రాల దహనం కేసులో సిఐడి పోలీసులు తనిఖీలు

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన దస్త్రాల దహనం ఘటనపై గురువారం సిఐడి పోలీసులు రికార్డులను పరిశీలించారు. సిఐడి డిఎస్‌పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్ఐలు రికార్డులను క్షుణ్నంగా పరిశీలించారు. మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో నెలన్నర క్రితం జరిగిన దస్త్రాల దగ్ధం ఘటన రాష్ట్రంలోనే సంచలనం రేపింది. ఈ ఘటనపై అప్పట్లో డిజిపి ద్వారకాతిరుమలరావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, రెవెన్యూ ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ ఆర్‌పి.సిసోడియా, అగ్నిమాపక డైరెక్టర్ వెంకటరమణ, డిఐజి కోయాప్రవీణ్‌లు ఈ ఘటనపై క్షుణ్నంగా విచారణ చేపట్టారు. మళ్ళీ 15రోజుల క్రితం సిఐడి పోలీసులు సబ్‌కలెక్టర్ కార్యాలయంకు విచ్చేసి రికార్డులను పరిశీలించడం జరిగింది. తిరిగి మళ్ళీ గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని 22-ఏ విభాగానికి సంబంధించి రెవెన్యూ రికార్డులు, ప్రభుత్వ భూములు, డికేటి, చుక్కల భూముల వివరాల రికార్డులను క్షుణ్నంగా పరిశీలించారు. కొన్ని రికార్డులకు సంబంధించి సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్‌ను అడిగి తెలుసుకొన్నారు. తహశీల్దార్‌కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. సిఐడి పోలీసులు దస్త్రాల దహనం కేసుకు సంబంధించి మదనపల్లెలో మళ్లీ తనిఖీలు నిర్వహించడం పట్ల ఇటు అధికారులు, అటు నాయకుల్లో అలజడి నెలకొంది. ఈ ఘటనపై అప్పట్లో ఇద్దరు ఆర్డీఓలు హరిప్రసాద్, మురళీతో పాటు, సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్‌ను సస్పెండ్ చేయడంతో పాటు 11మందిపై కేసులు నమోదు చేయడం జరిగింది.

## చంద్రప్రభ వాహనంపై శ్రీరంగడి దర్శనం

పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త ః



శ్రీరంగనాథుని నూలుపూజోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవమూర్తులు చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణరాజేష్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలకరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొట్టె వెంకటరమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై జనవాణి

బద్వేలు, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):




పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఈ నెల 18వ తేది ఉదయం 10 గంటలకు జనవాణి కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బసివి రమేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్యను పరిశిలించి ఆయా కార్యాలయాల సిబ్బందికి పంపించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు జనసేన నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, అనిల్‌కుమార్, వెంకటసుబ్బయ్య, తరుణ్, జనసైనికులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని ఎస్పీ తనిఖీ



కడప క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

నగర శివార్లలోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తనిఖీ చేశారు. శిక్షణా కేంద్రంలో పోలీసు సిబ్బందికి ఎలాంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో, సిబ్బందికి శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీ వివరాలు డీటీసీ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపల్ కార్యాలయం, పెరేడ్ గ్రౌండ్, జిమ్, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సూచించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన విధంగా శిక్షణ కార్యక్రమాలు, భోజన వసతి ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీసీ సీఐ వినయ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై మరియన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## 17 నుంచి జిల్లా వ్యాప్తంగా స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ఈనెల 17 నుంచి జిల్లా వ్యాప్తంగా స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి స్వచ్ఛతాహి సేవ అంశంలో భాగంగా రాష్ట్రంలో ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకు చేపట్టనున్న 2024 స్వభావ్ స్వచ్ఛతా సంస్కార్ స్వచ్ఛతా కార్యక్రమాలకు సంబంధించి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పంచాయతీలు, గ్రామాలు, పట్టణాలలో విస్తృతంగా అమలు చేసి పారిశఉద్ధ్యం నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు. 17 నుంచి అక్టోబరు 2 వరకు విస్తృతంగా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి, ఘన, ద్రశ వ్యర్థాల నిర్వహణ పక్కాగా చేయాలన్నారు. కార్యక్రమాలలో ప్రజలను కూడా విరివిగా భాగస్వాములు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్, డీఆర్డీఏ, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, మున్సిపల్, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేస్ స్టడీస్ నిర్ధారణతో విదేశాలలో ఫార్మసీలలో మంచి ఉద్యోగ అవకాశాలు

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



ఫార్మసీ రంగంలో విదేశాలలో వ్యాధి నిర్ధారణకు సంబంధించి మంచి అవగాహణ పెంపొందించుకొని ఆ రంగంలో ప్రతిభ చూపితే మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అవేనిద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో గురువారం వర్క్ షాప్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో కేస్ స్టడీస్‌పై గొప్ప అవగాహణతో విదేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను వివరించారు. రోగి యొక్క జబ్బులపై కేస్ స్టడీస్‌లో అవగాహణ పెంచుకోవాలని తెలిపారు. ఈ కేస్ స్టడీస్ నిర్ధారణతో విదేశాలలో పలు రంగాల్లో గొప్ప అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విదేశాలలో ఆసుపత్రిలో క్లినికల్ ఫార్మసిస్ట్‌గా పలు విభాగాలలో విధ్యార్థుల పాత్ర మెరుగని తెలిపారు. విధ్యార్థి తన విద్యాదశలో రోగి యొక్క జబ్బును పూర్తిగా అవగాహణ పరచుకొని సరైన ఔషధాలు ఇచ్చి వాటి వాడకం గురించి విశ్లేషించి సరైన మందుల కలయికను నిర్ధారించ గలగాలని కోరారు. దుష్ఫలితాల మందులపై అవగాహణ పెంచుకోవాలని తద్వార అలాంటి ఔషధాలు ఉపయోగించినచో రోగికి హాని కలగచ్చని వాటిపై రోగికి తరచూ అవగాహణ కలగవచ్చని వాటిపై రోగికి తరచూ అవగాహణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం కళాశాల నియామక అధికారి బృందం యు.నరసింహులు, డాక్టర్ ఎం.శిరీష, డాక్టర్ గి.గిరి రాజశేఖర్, డాక్టర్ ఎం.ప్రమోద్‌కుమార్, డాక్టర్ హంజా బేగ్, డాక్టర్ మణిదీప్ రాయల్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత ఈ వర్క్ షాప్ విధ్యార్థులకు కొత్త అధ్యాయమని తెలిపారు.

## సీపీఎం ప్రధాన కార్యదర్శి మృతి పట్ల దిగ్భ్రాంతి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త ః

ప్రజా సమస్యల పరిష్కారంపై పోరాడిన వ్యక్తి సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాంఏచూరి మృతి పట్ల పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ప్రజల సమస్యలపై సుదీర్ఘకాలం పోరాటం చేసి ప్రజా శ్రేయస్సు కోసం ఉద్యమాలు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బీటెక్ రవి కోరారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా మహా సభలు జయప్రదం చేయాలి

రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



అఖిల భారత విధ్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాజంపేటలో సెప్టెంబర్ 27 నుండి 29వరకు జరిగే ద్వితీయ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మాజీ రాష్ట్ర నాయకులు శివరామకృష్ణ దేవరా, మాజీ జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షుడు మాధవ్ కోరారు. ఈ మేరకు కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత విధ్యార్థి ఏఐఎస్ఎఫ్‌కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉంది. స్వాతంత్ర్యం రాకపూర్వమే ఉత్తర ప్రదేష్‌లోని లక్నో నగరంలో 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది. తొలిరోజుల్లో బ్రిటిస్ సామ్రాజ్య వాదులను ఈ దేశం నుంచి తరిరికొట్టే ఉద్దేశంతో, యువతీ, యువకుల్లో దేశభక్తి మెండుగా నింపింది. ఆనాటి ఉద్యమాలలో సంఘానికి సంబంధించిన ఎంతో మంది యువకులు దేశం కోసం బలిదానం చేశారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విధ్యార్థి సంఘం స్వాతంత్ర్యనంతరం శాస్త్రీయ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తుంది. పేద విధ్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్‌షిప్‌ల మంజూరు, కాస్మోటిక్ తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోంది. ఐక్య ఉద్యమాలను నిర్మించి, కలిసి వచ్చే ఇతర సంఘాలతో విధ్యార్థుల సమస్యల పట్ల దూసుకుపోతుందన్నారు. చదువుతూ పోరాడు..పోరాడి సాధించు అన్నదే తమ నినాదం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సి.బాలసుబ్రమణ్యం, నాయకులు అనిల్, గణేష్, శ్రావన్, జగదీష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పాత ఆటోనగర్ యూనియన్ 6లక్షల దినుసులు తరలింపు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



ప్రకృతి విపత్తువల్ల అకాల వర్షాలకి విజయవాడలో సంభవించిన వరద విపత్తుకు ఇబ్బందులు పడుతోన్న వరద బాధితుల సహాయార్థం ప్రొద్దుటూరులోని ది ప్రొద్దుటూరు పాత ఆటోనగర్ అసోసియేషన్ మరియు మజిదే బిలాల్ వారు గురువారం వరద బాధితుల సహాయార్థం 6లక్షలు విలువచేసే నిత్యావసర సరుకులు 700కుటుంబాలకు సరిపడా తీసుకొని గురువారం నాడు ది ప్రొద్దుటూరు పాత ఆటోనగర్ నుండి బయల్దేరుతున్నట్లు వారు తెలిపారు. రేపు ఉదయం విజయవాడలో వరదవల్ల నష్టపోయిన బాధిత ప్రజలకు ది ప్రొద్దుటూరు పాత ఆటోనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు అందించనున్నట్లు ఆటోనగర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వరద బాధితుల సహాయార్థం వెళ్తున్న తమకు ప్రభుత్వం వారు పోలీసు వారు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం నిత్యావసర వస్తేవులు సేకరణకు సంబంధించిన దాతలకు, మరియు ఆటోనగర్ కార్మికులకు ఆటోనగర్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## 1కోటి 75లక్షలకు ఎగ్జిబిషన్ దక్కించుకున్న కాంట్రాక్టర్ చలపతి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ప్రతి దసరాకు నిర్వహించే మున్సిపల్ ఎగ్జిబిషన్ వేలంపాటలో ఒక కోటి 75లక్షలకు బహిరంగ వేలం ద్వారా కాంట్రాక్టు చలపతి దక్కించుకున్నారు. గురువారం సాయంత్రం కార్యాలయ సమావేశం మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి ఎగ్జిబిషన్ సిల్ టెండర్ మరియు బహిరంగ వేలంపాటను నిర్వహించారు. ఈ సంధబ్బంగా ఎగ్జిబిషన్‌ను దక్కించుకునేందుకు 18మంది వేలం పాటలో పోటిపడ్డారు. మున్సిపల్ గెజిట్‌లోని నియమ నిబంధనల మేరకు ప్రొద్దుటూరు మున్సిపల్ పాఠశాల మైదానంలో 45రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహించుకునేందుకు వేలంపాటలను నిర్వహించారు. ముందుగా నిర్వహించిన బహిరంగ వేలం పాటలు గతంలో ఎన్నడే లేని విధంగా ఒక కోటి 75లక్షలతో పాటు 18శాతం జీఎస్టీతో కాంట్రాక్టర్ చలపతి ఎగ్జిబిషన్‌ను దక్కించుకున్నారు. అదేవిధంగా బాక్స్ టెండర్‌లోకూడ టోకెన్ నెంబర్ 17 రమణారెడ్డి కూడ దాదాపు 1కోటి 67లక్షల రూపాయలు మాత్రమే వేయడంతో బహిరంగ వేలంపాటలో అధిక మొత్తము పాడిన చలపతికే ఎగ్జిబిషన్ దక్కిందని కమీషనర్ తెలిపారు. కాగా 45రోజుల పాటు సాగే ఏ ఎగ్జిబిషన్‌లో గెజిట్‌లో పేర్కొన్న ప్రకారమే రేట్లు ఉండాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని వివరించారు.

## ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

దువ్వూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం మండల శాఖ అధ్యక్షుడు సూర్య కృష్ణయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ఎంతో బాధలు అనుభవించారని 11వ పీఆర్సీ అరియర్స్, డీఏ వంటి వాటికి దూరము, ఒకొక్క ప్రభుత్వ ఉద్యోగి, పెన్షనర్లు 50వేల నుండి 2లక్షల వరకు నష్టపోయారని వాపోయారు. ప్రస్తుత సంకీర్ణ ప్రభుత్వంలో కొత్తగా 12వ పీఆర్సీని ప్రవేశఫెట్టారని, 11వ పీఆర్సీ బకాయిలను కొద్దిమేరకైన సాధించుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరిత్యాల వల్ల ఇబ్బంది పడుతున్నారని బాధ్యతలు తెలుసుకొని భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈవిశయాలపై చర్చించేందుకు 14వ తేదిన దువ్వూరు మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నందు పెన్షనర్ల సంఘం సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఉద్యోగులు, పెన్షనర్లు హాజరు కావాలని తెలిపారు.

## బదిలీ అయిన పోలీసులకు సన్మానం

ముద్దనూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

ముద్దనూరు అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ నందు 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది బదిలీ నిమిత్తం రిలీవ్ అయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం నాడు సీఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్‌లు సన్మానించారు. ఇద్దరు ఏఎస్ఐలు ఎం.నాగేశ్వర రెడ్డి, సీ.ఆంజనేయులు మరియు ఐదు మంది హెడ్ కానిస్టేబుల్లు అయిన పి.ఓబులేసు, బి.త్రివేది, ఎస్ఎం బాషా, అబ్దుల్ రహీమ్, సీ.నాగ శేశారెడ్డిలు బదిలీ నిమిత్తం రిలీవ్‌పై వెళుతున్నారని సీఐ దస్తగిరి పేర్కొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో ఆదిత్య విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గురువారం జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు తెలిపారు. కళాశాలలో బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బెంగుళూరుకుచెందిన జిటెక్ జైన్ అండ్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 17మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. వీరికి ఏడాదికి రూ.3.5లక్షల ప్యాకేజి ఇవ్వబడుతుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంటు అధికారి మనోజ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

## క్రికెట్ క్రీడాకారులకు సర్పంచ్‌చే కిట్లు పంపిణీ

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



ఆంధ్రా టీ-20 క్రికెట్ టీమ్‌కు ఎంపికైన క్రీడాకారులకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి క్రికెట్ కిట్లును పంపిణీ చేశారు. గురువారం బెంగుళూరు రోడ్డులోని సర్పంచ్ కార్యాలయం నందు క్రికెట్ క్రీడాకారులైన కె.వినయ్‌కుమార్, వల్లాల దర్శన్‌రాజుకు సర్పంచ్ క్రికెట్ కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందిస్తూ ఈనెల 16న నేపాల్ దేశంలో జరిగే క్రికెట్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. క్రీడలతో పాటు విద్యలో కూడా రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ ఇద్దరి క్రీడాకారులకు అవసరమైన బ్యాట్, ప్యాడ్స్, గ్లౌజులు, షూస్, షేక్‌గార్డులనూ ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ బోయపాటి మురళి, యూత్‌లీడర్ సాయిశేఖర్‌రెడ్డి, బందార్ల వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టు వివి.రాజు, శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సీతారామ్ ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరనిలోటు

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మార్కసిస్టు మేధావి, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్ ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి తెలిపారు. ఆయన మృతిపట్ల సంతాపాన్నిప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సీతారామ్ ఏచూరి ఎస్‌ఎఫ్ఐ నాయకునిగా, వామపక్ష బావాజాలతో పనిచేస్తూ రాజకీయ ప్రస్తానం ప్రారంభించారన్నారు. ఎస్‌ఎఫ్ఐ జాతీయప్రధాన కార్యదర్శిగా, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా పనిచేశారన్నారు. ఆయన అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందడం జరిగిందన్నారు.

## వైభవంగా లంబోధరుని నిమజ్జనం

రామసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ అయిన సందర్భంగా మండలంలోని కర్నాలవీధుల్లో అంగరంగ వైభవంగా బొజ్జగణపయ్యకు నిమజ్జనం జరిగింది. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. చెరువులో వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. వినాయకస్వామి కేరళ వాయిద్యాల మధ్య గొప్ప ఊరేగింపు యువకులు మహిళలు, రంగులు చల్లుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ గట్టిబందోబస్తు నిర్వహించారు. అనంతరం చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం



రామసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మండలంలోని చెంబకూరు గ్రామం దిన్నెమీద హరిజనవాడలో నివాసం ఉంటున్న అరుణ(25)వివాహిత గురువారం కుటుంబ కలహాలతో ఉదయం పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చెంబకూరు ప్రభుత్వసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యకోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## మండల నూతన ఎస్ఐగా వెంకటసుబ్బయ్య బాధ్యతలు

రామసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



రామసముద్రం మండల నూతన ఎస్ఐగా వెంకటసుబ్బయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ చంద్రశేఖర్‌ను వాల్మీకిపురంకు బదిలీ చేస్తూ మదనపల్లెలో పనిచేస్తున్న వెంకటసుబ్బయ్యను మండల ఎస్ఐగా వేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘీక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం, ట్రాఫిక్ సమస్యల వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

## కుష్టువ్యాధి వ్యాప్తి నివారణపై అవగాహన : డిపిఎంఓ

రామసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాలలో కుష్టువ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డిఎంపిఓ శ్రీనివాసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి నయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఉమాదేవి, ఏఎన్ఎం గీతారాణిలు, ఆశ వర్కర్లు లక్ష్మిదేవి, భానుప్రియ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి కాలిపై నిరసనలు

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



తమకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె ప్రభుత్వ సర్వజన భోదనా ఆసుపత్రిలో జీడీఏలు గురువారం ఉదయం ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు. ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, క్రిష్ణప్పలు మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఏడాదన్నర కాలంగా జీతాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిరోజులుగా ప్రతిరోజూ నిరసనలు చేస్తున్నా ఆసుపత్రి సూపరిండెంట్, జిల్లా ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ఒంటికాలిపై నిరసన తెలిపారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్‌లోని జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల, ముభారక్, దేవా, అమరావతి, హరిక్రిష్ణ, మాదవి, మృదుల, రేవతి, గంగాదేవి, తులసి, మల్లికార్జున, ఉష తదితరులు పాల్గొన్నారు.

## బైకుపై నుంచి పడి రైతుకు తీవ్రగాయాలు

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



బైకుపై నుండి కిందపడి ఓ రైతు తీవ్రంగా గాయపడిన ఘటన నిమ్మనపల్లె మండలంలో చోటుచేసుకొంది. బాధితుని కుటుంబీకుల కథనం మేరకు. నిమ్మనపల్లె మండలం అరిపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు శీనప్ప(52) గురువారం బైకుపై మదనపల్లెకు బయలుదేరాడు. మార్గమద్యంలోని పిట్టావాండ్లపల్లె మలుపువద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న వాహనానికి సైడు ఇవ్వబోయిన శీనప్ప బైకు అదుపుతప్పింది. దీంతో కిందపడ్డ శీనప్ప తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలించారు.

## వరద బాధితులకు మిట్స్ విద్యార్థులు సహాయనిధి

కురబలకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలోని మిట్స్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ విద్యార్థులు విజయవాడలోని వరద బాధితుల కోసం సహాయనిధి అందించారు. కళాశాలలోని విద్యార్థులు కలసి రూ.51వేలు సిఎం సహాయనిధికి అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. విద్యార్థులు పోగుచేసిన ఈ నగదును ముఖ్యమంత్రి సహాయనిధికి పంపినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్‌బాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్, వాలంటీరస్, ఎన్ఎస్ఎస్ వాలంటీరేఈస్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ కొని మహిళకు తీవ్రగాయాలు

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మహిళను ట్రాక్టర్ ఢీ కొని తీవ్రంగా గాయపడినట్లు రెండవ పట్టణ సిఐ రామచంద్ర తెలిపారు. పట్టణంలోని శ్రీవారినగర్‌లో ఉన్న లక్ష్మీదేవి(45) కురబలకోట మండలం సర్కారుతోపులో ఉన్న వ్యవసాయ బోరువద్దకు వెళ్లాలని గురువారం రింగురోడ్డుకు వచ్చింది. అదే సమయంలో చంద్రకాలనీ వైపు వచ్చిన ఓ ట్రాక్టర్ రోడ్డుపక్కన నిలబడి ఉన్న లక్ష్మీదేవిని ఢీ కొని వెళ్ళింది. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని స్థానికులు అసుపత్రికి తరలించారు.

## విధులకు సకాలంలో హాజరు కాకపోతే కఠిన చర్యలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరుకాకపోతే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో సురేంద్రనాథ్ హెచ్చరించారు. ఆయన గోపిదిన్నె, కొటాల సచివాలయాలను ఆకస్మిక తనిఖీ ఈ సందరభంగా బయోమెట్రిక్ రికార్డులను పరిశీలించారు. అనంతరం గోపిదిన్నె హైస్కూలు మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో త్యాగరాజు, స్కూలు కమిటీ ఛైర్మన్ వీరాంజనేయులుతో కలిసి స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యావిధానంపై పలు సూచనలు, సలహాలు చేశారు. పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజనం మెనూ రికార్డులు పరిశీలించి మధ్యాహ్న భోజన వసతిలో నాణ్యత పాటించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు విద్యా విధానంపై దృష్టి సారించి వంద శాతం సత్ఫలితాలు సాధించడానికి అధ్యాపక బృందం కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వివేకానంద, కార్యదర్శులు నరసింహులు, సచివాలయ సిబ్బంది, హెడ్మాస్టర్‌తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మహిళా సంఘాల రుణాలకు పూర్తి సహకారం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని వెలుగు మహిళా సంఘాలకు ఎన్ని రుణాలు అయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పి. హరినాథ్‌గుప్తా హామీ ఇచ్చారు. గురువారం వెలుగు కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో మండల సమైక్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వీవోల వారీగా బ్యాంకు ద్వారా ఇచ్చిన లింకేజీ రుణాలతో పాటు పలు రకాలుగా ఇచ్చిన రుణాల వివరాలను తెలిపారు. రుణాలు పొందిన మహిళ సంఘ సభ్యులు సకాలంలో చెల్లించి ఇతరుల రుణాల పంపిణీకి పరోక్షంగా సహకరించాలని సూచించారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ వెలుగు మండలంలోని మహిళా సంఘాలకు ఎన్నడూ లేని విధంగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రుణ సౌకర్యం అందజేశారని భవిష్యత్తులో సైతం సకాలంలో రుణాలు చెల్లించిన ప్రతి ఒక్క సంఘానికి రూ.5లక్షల వరకు రుణాలు అందించడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఈ మండల సమాఖ్య సమావేశంలో ప్రెసిడెంట్ రామలక్ష్మమ్మ, సీసీలు ఆదిలక్ష్మి, అంశీరాబేగం, భద్రయ్య, వీవో లీడర్లు, సంఘ మిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నాయి.

## కలికిరి మండల సర్వసభ్య సమావేశం నేడే

కలికిరి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 13న ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు అన్ని శాఖల అదికారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### మండల సర్వసభ్య సమావేశంపై ఉత్కంఠ

కలికిరి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగడంపై మండలంలో ఇటు టీడీపీ, అటు వైసీపీ నాయ కులతో పాటు మండలంలో కూడా ఉత్కంఠ నెలకొంది. గత నెల 24వ తేదీ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా వైసీపీ ఎంపీటీసీలు సమావేశానికి హాజరుకాకపోవడం సమావేశం జరిగేందుకు కోరం లేకపోవడంతో ఎంపీడీవో గంగయ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అదికారంలోకి రావడం అంతేకాకుండా పీలేరు నియోజకవర్గంలో తెదేపా ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కలికిరి మండల పరిషత్ సమావేశం గత నెల 24న జరగనుండడం ఆ సమావేశానికి వైసీపీ నాయకులు గైర్హాజరు కావడం జరిగింది. ఇప్పుడు ప్రస్తుతం వైసీపీ ఎంపీటీసీలు, ఇటీవల ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో తమ స్వగృహంలో కలిసి మండల అభివృద్ధికి ఎమ్మెల్యేతో కలిసి నడుస్తామని ప్రకటించడం జరిగింది. దీంతో తెదేపాకు 8 మంది ఎంపీటీసీల మద్దతు కలదు. వైసీపీకి 5 మంది ఎంపీటీసీల మద్దతు ఉంది. దీంతో శుక్రవారం జరగనున్న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎలా జరుగుతుంది ఎంపీటీసీలు హాజరవుతారా.. అయితే తెదేపాకి మద్దతు పలుకుతారా ప్రస్తుత ఎంపీపీకి మద్దతు పలుకుతారా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనరప్పటికీ శుక్రవారం జరిగే మండల సర్వసభ్య సమావేశంపై వేచి చూడాల్సి ఉంది. గతంలో కూడా మండల సర్వసభ్య సమావేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తమ సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం జరగనున్న సమావేశం సజావుగా చేసేందుకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో అందరి దృష్టి మండల సర్వసభ్య సమావేశంపైనే ఉంది.

## ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ప్రభుత్వానికి సంబంధించిన భూములు, స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మచ్చయ్యగారి నాగమల్లేష అన్నారు. కడప నగరంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని భూములు కబ్జాలకు గురవుతున్నాయని తెలిపారు. గురువారం కడప నగరంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మైదుకూరు మండలంలోని నంద్యాలంపేట గ్రామంలో 11.21 ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ మేరకు ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చామన్నారు. గతంలో జిల్లా కలెక్టరు కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేధిక రాష్ట్ర నాయకులు విజయ్‌గోపాల్, సభ్యులు హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటర్ల సమస్యల పరిష్కారానికి కృషి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:





రాష్ట్రంలో ఆడిటర్స్, టాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెన్సీ ఎందుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ టాక్స్ ప్రాక్టీసనర్స్ కన్సల్టెన్సీ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పఠాన్ షరీఫ్‌ఖాన్ కోరారు. గురువారం శ్రీ శ్రీనివాస రెసిడెన్సీలో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. అసోసియేషన్ భవన నిర్మాణానికి జిల్లాలో ఐదు సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాలు లేని ఆడిటర్లకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐకమత్యంగా ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారం సాధించేందుకు వీలవుతుందని తెలిపారు. కడపలో అసోసియేషన్ భవనం నిర్మిస్తే రూ.2లక్షలు ఇస్తామని ప్రకటించారు. అనంతరం వైఎస్ఆర్ అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వరదరాజులు, చంద్రశేఖర్, శివకుమార్, గౌరవాధ్యక్షులు కుమార్, చంద్రమౌళి, శ్రీనివాసరావు, సత్యనారాయణరాజు, ఆదినారాయణరెడ్డి, ఆడిటర్లు, టాక్స్ ప్రాక్టీషనర్స్ లయన్ పఠాన్ మన్సూర్ అలీఖాన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆటో ద్విచక్రవాహనం ఢీ -ముగ్గురికి తీవ్రగాయాలు - ఆటో డ్రైవరు మతి

పీలేరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్తః

పట్టణంలోని తిరుపతిరోడ్డు మార్గంలో ఆటో , ద్విచక్రవాహనం ఢీకొని ఒకరు మతిచెందగా మరో ముగ్గురు గాయపడిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ వి.బాష(40) స్థానిక తిరుపతి రోడ్డు లోని కష్ణానగర్‌కు చెందిన మునిరాజమ్మ(50) అనే మహిళా ప్రయాణికురాలితో తిరుపతి రహదారిలోకి చేరుకున్న ఆటోను, కేవి.పల్లె మండలం మద్దిపట్లవాండ్లపల్లెకి చెందిన ఎం.పవన్‌కుమార్‌రెడ్డి(19), పీలేరు బండ్లవంకకు చెందిన విశాల్(19) అనే విద్యార్థులు ద్విచక్రవాహనంపై తిరుపతి వైపు వెలుతూ స్థానిక ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఎదురుగా వచ్చిన ఆటోను వేగంగా ఢీకొన్నారు. ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వి.బాష, పవన్‌కుమార్‌రెడ్డి, స్వల్పంగా గాయపడిన విశాల్, ఆటోలో ప్రయాణించిన మునిరాజమ్మ (50) లను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆటోడ్రైవరు బాషను, పవన్‌కుమార్‌రెడ్డిలను తిరుపతి రూయాలో చికిత్స పొందుతూ ఆటోడ్రైవరు బాష మతి చెందాడు, ఈమేరకు పీలేరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.







## సీతారాం ఏచూరి మృతి పట్ల సంతాపం

రైల్వేకోడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం అని సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షుడు పండు గోల మణి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల నిత్యం పోరాటం చేసిన ఏకైక నాయకులు సీతారాం ఏచూరి అని ముఖ్యంగా ఢిల్లీ స్థాయి రాజకీయాలు చేయడంలో సీతారాం ఏచూరికి తిరుగు లేదని వారు అన్నారు. ముఖ్యంగా కార్మికులకు ఎంతో అండగా నిలిచిన నేత అని వారు కొనియాడి ఆయన సేవలో కార్మికులు ఎప్పుడు గుర్తుపెట్టుకుంటారని పండు గోల మణి అన్నారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్, రాధాకృష్ణ, జ్యోతి చిన్నయ్య, చింతలపూడి నాగమ్మ, మోడీ శివయ్య, డిహెచ్ పిఎస్ నాయకులు కటారి గోపాల్, మడగలం రోజమ్మ తదితరులు సంతాపం తెలియజేసిన వారిలో ఉన్నారు.

## మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

రామాపురం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

చిన్నతనం నుంచి క్రీడల పట్ల ముక్కువతో పాల్గొంటే మానసిక శారీరక ధృఢత్వానికి దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి రామకృష్ణుడు జయచంద్రలు అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవడం వల్ల శారీరక మానసిక పెరుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులు ఆటలు ఆడేటప్పుడు క్రీడా స్పూర్తిని అలవరుచుకోవాలన్నారు. అనంతరం అండర్-14 చెస్‌లో తేజ, వెంకటరామిరెడ్డి, మృదుల, వసంత అండర్-17లో వంద మీటర్లలో మనోజ్, తరుణ్, సౌమ్య, లహరి, అండర్-14లో బుజ్జి, గీతాంజలి, దావూద్, మహీదర్, జావలిన్‌త్రో నందు బాలాజీ, హర్ష, సౌమ్య, నందిని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ మండల కోఆర్డినేటర్ నరేంద్రకుమార్‌రెడ్డి, పీడీలు రెడ్డయ్య, ఆంజనేయులు, జావీద్, గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ బాషా, స్కూలు కమిటీ ఛైర్మన్ నీయాజ్, సయ్యద్ పీర్, పెంచల్‌రెడ్డి, అజంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని మధ్యాహ్న భోజనం : సీపీఐ

రామాపురం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



మండలంలో గోపగుడిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సీపీఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వాహకులు నీరు గారుస్తున్నారని సక్రమంగా అమలు చేయడం లేదని తెలిపారు. విద్యార్థులకు అన్నం ఉడికీ ఉడకనట్లుగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సర కాలంగా ఇదే తరహాలో ఉడకని అన్నం, నీళ్ల చారు పెడుతున్నారని పిల్లలు బాధను వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. ఇప్పటికే అనేకమార్లు అన్నంలో పురుగులు వచ్చినా ప్రధానోపాధ్యాయులకు చెప్పినా నిర్వాహకులు ఎవరూ దొరకలేదని ఉన్న కాడికి తినండని చెబుతున్నారు తప్ప పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం అందలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మధ్యాహ్న భోజన పథకం పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పిల్లలతో కలిసి కలెక్టరు కార్యాలయం వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సభ్యులు కత్తి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అందరూ తమ సత్తా చాటాలి : మాజీ ఎమ్మెల్సీ బత్యాల

రైల్వే కోడూరు అర్బన్, సెప్టంబర్12, ప్రభాతవవార్త :



విద్యార్థులు చదువతో పాటు క్రీడల్లో తమ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. గురువారం ఆయన కోడూరు మండలంలోని కె బుడుగుంటుపల్లె పంచాయితీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2024-25 ఆద్వర్యంలో రైల్వే కోడూరు మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన క్రీడలను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నాటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు అన్నారు. విద్యార్థులు విద్యార్ధి దశ నుండి చదువుతో పాటు ఆటలలో ముందుండాలనా తెలిపారు. అందువలన శారీరక, మానసిక ఉల్లాసానికి తోడ్పతాయని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరచిన వారిని నేరుగా నియోజకవర్గానికి ఎంపికలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమమంలో మండల చైర్మెన్ కవిత భారతి కన్వినర్ ఎర్రతోట ప్రసాద్‌లు సర్పంచ్‌లు దార్ల చంద్రశేఖర్, జనసేన రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి నాయకులు, జనసేన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కరెంటు కు అంతరాయం

పెనగలూరు, సెప్టంబర్12, ప్రభాతవవార్త :

మండలంలో నేడు ఓబిలి ఫీడర్ 33/11 కెవి లైన్స్‌కు సమీపంలో ఉన్న చెట్లు తొలగించే కార్యక్రమము మరియు లైన్‌కు మరమ్మత్తులు చేసే కార్యక్రమము ఉన్నందున మండలంలోని ఓబిలి, జెట్టివారిపల్లె, కోమంతరాజపురం అతిగారిపల్లె, రాచువారిపల్లె, వీటి పరిదిలో ఉన్న పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 8.00గంటల నుండి మధ్యాహ్నం 2.00గంటల వరకు నిలిపివేయడం జరుగుతుంది కావునా పై తెలిపిన గ్రామాల్లోని ప్రజలు, విధ్యుత్ వినియోగదారులు సంస్థకు సహకరించ వలసినదిగా ఏఈ షఫి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా వినాయకుడి నిమజ్జనం



### రూ.46,100 లు పలికిన గణేష్ లడ్డూ

వీరబల్లి, సెప్టంబర్12, ప్రభాతవవార్త :

మండలంలోని వంగిమళ్ల పంచాయితీ కళ్లేవాండ్లపల్లె వినాయక నిమజ్జనం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జనంలో లడ్డూ వేలం పాట పాడగా అందులో అదే గ్రామానికి చెందిన చిన్నకళ్లె మోహన్ దక్కించుకున్నారు. చెరుకులు సుంకు రవీంద్ర, పండ్లు వసంత, సురేష్ వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ సంవత్సరం వినాయకుడిని మాచినేని రవి శంకర్ వినాయక నిమజ్జన విగ్రహాన్ని తీయించి తన మ్రెక్కు తీర్చుకున్నారు.

## మేలైన యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన





మైదుకూరు రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంట లో వంద రోజుల వికసిత భారత్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. మూడో రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా పసుపు పంటలో మేలైన యాజమాన్య పద్ధతలు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ ఎమ్. బాలకృష్ణ, సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి, పసుపు సాగులో నేల రకాలు, నేల తయారీ విధానం, విత్తన శుద్ధి ప్రాముఖ్యత, విత్తనం భూమిలో వేసే పద్ధతులు, సమగ్ర పోషణ యాజమాన్యం గురించి సవివరంగా తెలియజేశారు. డాక్టర్ ఎన్ శ్రీ విద్యా రాణీ, విస్తరణ విభాగ శాస్త్రవేత్త, పసుపులో వచ్చే చీడ, పీడలు, తెగుళ్ల వాటి యాజమాన్యం పైన రైతులకు వివరించారు. డాక్టర్ బి.ఎన్ కాంతి శ్రీ గృహ విజ్ఞాన విభాగ శాస్త్రవేత్త, పసుపులో విలువ అధారిత పదార్థాలు, ఫార్మా ఇండస్ట్రీలో పసుపు పాత్ర, పసుపు యొక్క జోషధ గుణాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల అయిన పసుపు పాలు, పసుపు పొడి, కర్కుమిన్ ఎక్స్‌ట్రాక్షన్, తైలం తయారీ, సహజ రంగుల తయారీలో ఉపయోగం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల నరసింహారెడ్డి, బాలయ్య, రామనందా రెడ్డి, శివరామయ్య, ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో 75 మంది రైతు సోదరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

రైతుపై హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితున్ని అరెస్టుచేసినట్లు మదనపల్లె సిఐ కళా వెంకటరమణ తెలిపారు. మండలంలోని పెంచుపాడు పంచాయితీ, పనసమానుకుంటకు చెందిన రైతు నారాయణ (63)కు అదే గ్రామంలో ఉండే శ్రీరాములు, చెన్నకేశవులకు కొన్నేళ్ళుగా ఆస్తి తగాదా ఉండేదన్నారు. ఈనెల 3న రాత్రి నారాయణ ఇంటిలో ఉండగా, తన ప్రత్యర్థి చెన్నకేశవులు ఇంట్లోకి వెళ్ళి కత్తి, కర్రలతో దాడిచేసి హత్యాయత్నంకు పాల్పడడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు.

## చివరి రోజు ఘణంగా వినాయక నిమజ్జనం

**ముద్దనూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



ముద్దనూరు టౌన్‌లోని వినాయక చవితి సంధర్భంగా స్థానిక కొత్త కొట్టాలు వీధిలో శ్రీ గురు యువసేన ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గురప్ప మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఉమాదేవి ఆధ్వర్యంలో గురువారం నాడు వినాయక నిమజ్జనం చివరి రోజున పురవీధుల్లో తిరుగుతూ మేళ తాళాలతో సాంస్కృతిక కార్యక్రమాల నడుమన రంగులు చల్లుకుంటూ అడుగడుగునా పూజలు అందుకుంటూ ఘనంగా వినాయక నిమజ్జనం చేశారు. ముద్దనూరు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి నారాయణ యాదవ్‌ఓ, ఓబులేస్ యాదవ్, షరీఫ్, రంగనాయకులు, కొండయ్య, గురుతేజ, దస్తగిరి, ప్రదీప్, అనిల్, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు, నివారణ

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



యర్రగుంట్ల మండలం కలమల్ల-2 సచివాలయం పరిధిలోని సరస్వతి విద్యా మందిర్ హైస్కూల్ నందు సీజనల్ వ్యాధులు నివారణ మరియు దోమల ద్వారా వచ్చే జ్వరాల నివారణకు అవగాహణ సమావేశంను హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి నిర్వహించారు. మలేరియా జ్వరం లక్షణం చలి జ్వరం రోజు మార్చి రోజు వస్తుందని, ఆడ అనాఫిలుస్ రకం దోమ, మలేరియా వచ్చిన వ్యక్తికి కుట్టి ఇతరులకు కుడితే వ్యాపిస్తుందని, డెంగ్యూ జ్వరం ఈడీస్ ఈజీప్టి రకం దోమ వలన వస్తుందని హై ఫీవర్, రక్తకణాలు తగ్గిపోవడం ఈ వ్యాధి లక్షణాలని, రక్త పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకొని చికిత్స తీసుకోవాలని, ఆలస్యం చేస్తే ప్రమాదమని, దోమతెరలు తప్పకుండా వాడాలని, డ్రై డే ఫ్రై డే తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈనెల 17వ తేదిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అన్ని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్, అంగన్వాడి సెంటర్స్ నందు పిల్లలకు రక్తహీనత రాకుండా అల్బం డోజోలు మాత్రలు మింగిస్తారని, చేతుల పరిశుభ్రత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూధన్, ఏఎన్ఎం సుమతి, ఎంఐహెచ్‌పి శిరీష, ఆశా వర్కర్ రామసుబ్బమ్మ పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజల కోసం పాటు పడే వ్యక్తి పవన్‌కళ్యాణ్

### వరద బాధితులకు రూ.6కోట్లు సొంత నిధులు అందజేత

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వివేక్ మరియు జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా దేరంగుల జగదీష్ మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిషలు శ్రమించే నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఇంత విపత్తు వస్తే ప్రభుత్వంలో డిప్యూటి సీఎంగా ఏండి రూ.6కోట్లు తన సొంత డబ్బులను వరద బాధితులకు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ మంచితనాన్ని చూస్తుంటే దేశంలో ఇలాంటి నాయకులు ఉంటారా అన్నారు. ఏపీలోని వరదలలో ఇబ్బందులు పడిన 400పంచాయతీలకు లక్ష రూపాయలు చొప్పున రూ.4కోట్లు ఇవ్వడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరద బాదిత సహాయార్థం కోటి రూపాయలు, తెలంగాణ వరద బాధిత సహాయార్థం కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అన్నమయ్య డ్యాం బాధితులకు తోడుగా నిలబడే విధంగా గత నెలలో పవన్‌కళ్యాణ్ స్వయంగా డ్యాం ప్రాంతాన్ని సందర్శించి వారి ఆవేదనని వారి కష్టాన్ని తెలుసుకొని వారికి త్వరలో ముఖ్యమంత్రి గారిని కలిసి న్యాయం చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో కడప జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి పెట్టేలా ఒక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గం పారిశ్రామీకరణ విస్తరణ చేసి యువతకి ఉద్యోగ కల్పన చేసేలా రానున్న రోజుల్లో సరికొత్త ప్రణాళిక చేస్తున్నామని వివరించారు.

## గణనాధునికి పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మెన్

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



పట్టణం నడివూరులోని గణనాధునికి గురువారం నాడు మున్సిపల్ చైర్మెన్ మూలె హర్షవర్ధన్ రెడ్డి పూజలు నిర్వహించారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ రామకృష్ణ ప్రసాదరావుకు గడియారం పురస్కారం

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



మహాకవి డాక్టర్ గడియారం వెంకట శేషశాస్త్రి సాహిత్య పురస్కారాన్ని ఈ ఏడాది నెల్లూరుకు చెందిన ప్రముఖ కవి, వైద్యుడు డాక్టర్ శింగరాజు రామకృష్ణ ప్రసాదరావుకు అందించనున్నట్లు శ్రీ శివభారతి పీఠం కార్యదర్శి గడియారం శేషశర్మ తెలిపారు. రచన సాహిత్య వేదిక, గడియారం కుటుంబీకుల ఆధ్వర్యంలో అక్టోబర్ 6న స్థానిక గీతాశ్రమంలో జరిగే గడియారం వెంకటశేష శాస్త్రి 43వ సాహిత్య పురస్కార ప్రధానోత్సవ సభలో ఆయనకు ఈ పురస్కారం అందించనున్నట్లు పేర్కొన్నారు. 1982 నుంచి ప్రతి ఏడాది రాష్ట్రస్థాయిలో కావ్యాల పోటీలను నిర్వహించి ఎంపిక చేసి పురస్కారాలను అందిస్తున్నామని వివరించారు. వృత్తి రిత్యా డాక్టర్‌గా సేవలందించడంతో పాటు కవిగా డాక్టర్ రామకృష్ణ, శ్రీ శంభూభారతం, పంచతంత్రంలో పంచతంత్రం, ఆశుకవి సామ్రాట్టులు, అవధాన సార్వభూములు శ్రీ కొప్పరపు సోదర కవుల చరిత్ర వంటి అనేక రచనలు చేశారన్నారు. 2024 సంవత్సరానికి గాను ఆయన రచించిన "శ్రీ శంభు భారతం" అనే కావ్యానికి గడియారం పురస్కారం అందిస్తున్నామన్నారు. ఈయనకు అవార్డుతో పాటు రూ.10వేలు నగదు పురస్కారం, ప్రశంసాపత్రం అందిస్తున్నామని వివరించారు.

## నైతికతే నిజమైన స్వేచ్ఛ

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



జమాఅతె ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే దేశ వ్యాప్త జాగృతి ఉద్యమంలో భాగంగా గురువారం జమాఅతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక ఖాదర్‌హుస్సేన్ మస్జిద్ వీధిలోని జమాఅతె కార్యాలయంలో ఉద్యమం యొక్క లక్ష్యాన్ని తెలిపేందుకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జమా అతె యొక్క మహిళా విభాగ రాష్ట్ర సహాయ కార్యదర్శి హుమైరా బాను హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షురాలు హసీన, కడప జిల్లా అధ్యక్షురాలు రెహాన, ఆయిషా, మహబుబ్ చాన్, గులాబ్ జాన్, ఆయిషా కౌసర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాచకునికి అన్నీ తామై అంత్యక్రియలు

### మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

వాళ్లంకొండ నాగయ్య అనే వృద్ధుడు వస్త్రా కాంప్లెక్స్ నందు భిక్షాటన చేస్తూ మరణించగా భార్యకు మతిస్థిమితం లేకపోవడంతో బంధువులు లేకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం ఆర్యవైశ్య స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా దహణ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ ట్రెజరర్ భార్గవ్ సాయి, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, బి.అశోక్, కృపా అగ్నిశరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్ష్మమ్మ, రమేష్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైన దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.



## నిరాశ్రయుల వసతిగృహానికి నిత్యావసర వస్తువుల వితరణ

**బద్వేలు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**

పట్టణంలోని ఆనందనిలయం నిరాశ్ర యుల ఆశ్రమానికి గురువారం పెరుగు వెంకటయ్య, ఆయన సతీమణి పెరుగు నాగజ్యోతిలు నిత్యావసర వస్తువులను వి తరణగా అందించారు. తమ 22వ వివా హ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులను పేరుపేరునా ప్రేమ, ఆప్యాయతలతో పల కరించి వారి బాగోగులను అడిగి తెలుసు కున్నారు. అలాగే పండ్లు, ఫలహారాలను అందించారు. అలాగే రాబోయే రోజులలో ఆశ్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజన సేవాసంఘం అ ధ్యక్షులు (డి.వి.)దద్దం వెంకటేశ్వర్లు, సభ్యులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, బాసికాల శ్రీనివాసులు, హనుమంతు బాలనరసింహులు, మస్తాన్ బాబు, లకిడి విజయ్‌కుమార్, మల్లికార్జున, నాగార్జున పాల్గొన్నారు.

## కషాయాలపై అవగాహన సదస్సు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలంలోని చెన్నమరాజుపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు మరియు మండల సమాఖ్యలోని ఈసీ సభ్యులకు కషాయాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సాయి మల్లేశ్వరి, ప్రకృతి వ్యవసాయం జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ వసంతకుమారి హాజరు కావడం జరిగింది. కషాయాలపై శిక్షణలో భాగంగా ఘన, ద్రవ, బీజామృతం, విత్తన గుళికలు డెమో చేసి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అన్ని రకాల పంటలలో వచ్చే పురుగు తెగుళ్ల నివారణకు కషాయాలను ఎలా తయారు చేసుకోవాలో చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో సందీప్‌కుమార్, ఎన్ఎఫ్ఎఫ్ఎస్ వెంకటేశ్వర్లు, ఏపీఎం సీసీలు ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, వైఆర్ఎఫ్ స్టూడెంట్ హాజరయ్యారు.

## టీబీ ముక్త్ భారత్ కోసమే పెద్దలకు బీసీజీ టీకాలు

**కలికిరి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**



టీబీ ముక్త్ భారత్ కోసం పెద్దలకు బీసీజీ టీకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యులు డా.చిన్న రెడ్డప్ప, హెల్త్ ఎడ్యుకేటర్, మహమ్మద్ రఫీ, టీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు మండలంలోని మేడికుర్తి పీహెచ్‌సీ పరిధిలోని కలికిరి మండల కేంద్రంలోని మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో ప్రాంగణంలో ఎంఈఓ కరీముల్లా సహకారంతో మండలంలోని ఉపాధ్యాయులకు 53 మందికి మరియు కలికిరి గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఆటో మరియు ట్యాక్సీ డ్రైవర్లకు 49 మందికి కలికిరి ఎస్సై వారి సహకారంతో పెద్దల బీసీజీ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమ, గురువారాల్లో పెద్దలకు టీబీ జబ్బు రాకుండా బీసీజీ టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు టీబీపీ బెటాలియన్‌లోని ఆసుపత్రి యూనిట్ ముఖ్య వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండప్ప, ఉపాధ్యాయ మండల రీసోర్సు పర్సన్లు, ఎంఎల్‌హెచ్‌పీలు కృష్ణకుమారి, సాయిరా, పావని, ఏఎన్ఎంలు మాధవి, రమాదేవి, పార్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరాలయంలో పవిత్రోత్సవాల శ్రీకారం

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వ రాలయంలో గురువారం పవిత్రోత్స వాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరునికి ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకుడు రమేష్‌బాబు, వేదపారాయణ దారులు స్వామి వారికి అర్చనలు, హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించి భగవత్ ఆరాధన, పవిత్రోత్స వాల అంకురార్పణ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 3 రోజుల పాటు నిర్వహించడం జరుగుతోందని భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్, రవి, భక్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వంద రోజులు పరిపాలనపై వేడుకలు

**సిద్దవటం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం భాకరాపేట తెదేపా నేత చెంచయ్య నాయుడు స్వగృహంలో గురువారం కూటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలనపై భారీగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, కార్యదర్శి నాగమునిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమిటీ సభ్యులు మల్లు వెంకట సుబ్బారెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు, బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ సత్యనారాయణరెడ్డి, జ్యోతి, బీసీ నేత బ్రహ్మయ్య, గంగానందరెడ్డి, పార్ల శ్రీనివాసులు, ఓబులేసు, డి.శివకుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక కక్ష సాధింపు ధోరణితో ప్రజా దర్బార్ భవనాన్ని జేసీబీతో ప్రజాధనం వృథా అయ్యేలా కూల్చి వేసిన ఘనత వైకాపాకే దక్కిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి అభివృద్ధిపై దూసుకెళ్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని కొనియాడారు.

## మండల ఎస్సైకి ఘన సత్కారం

**సిద్దవటం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**



సిద్దవటం మండల ఎస్సై చిరంజీవికి రాజంపేట నియోజకవర్గం అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఇన్‌ఛార్జి కోటపాటి సుబ్బమ్మ గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో మండల ఎస్సైకి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద బలహీన వర్గాలకు చెందిన నిరుపేదల ఎస్సీ, ఎస్టీ కుటుంబాల సమస్యలు పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు.

## సంజాయిషీ సమర్పణ గడువు పెంపు

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

పులివెందుల పురపాలిక పరిధిలో గృహనిర్మాణ లబ్ధిదారులు సంజాయిషీ సమర్పణకు గడువు పెంచినట్లు మున్సిపల్ కమిషనరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక విచారణ చేయగా 2385 మందిని అనర్హులుగా గుర్తించి, వారికి నోటీసులు జారీ చేశారన్నారు. గతనెల 12వ తేదీ నాటికి సంజాయిషీ సమర్పించాల్సి ఉండగా ఇంకనూ 931మంది సంజాయిషీ సమర్పించలేదన్నారు. వీరికోసం ఈనెల 13వ తేదీ వరకు పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేశారని, లబ్ధిదారులు సంజాయిషీ సమర్పించాలని ఆయన కోరారు.

## శోభాయమానంగా సాగిన విఘ్నేశ్వరుడి నిమజ్జనోత్సవం

**పులివెందుల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**

పులివెందులలో బుధవారం జరిగిన వినాయక నిమజ్జనోత్సవ వేడుక శోభాయానంగా సాగింది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఐదు రోజుల పాటు పూజలు చేశారు. గురువారం మధ్యాహ్నం నుండి పట్టణంలో నిమజ్జనానికి వెళ్లే వినాయకులతో శోభాయాత్ర సాగింది. ఆటోలు, ట్రాక్టర్లు, లారీలలో విగ్రహాలను తీసుకువెళ్లారు. భక్తులు ఊరేగింపులో రంగులు చల్లుకుంటూ, బాణసంచా పేలుస్తూ, కోలాట ప్రదర్శనలు చేస్తూ గణనాథుని ప్రతిమలకు వీడ్కోలు పలికారు. తొండూరు మండలంలోని రాజసేతుసాగర్, ఇతర ప్రాంతాలకు విగ్రహాలను తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. దీంతో పట్టణంలో వినాయక చవితి వేడుకలు ముగిసినట్లు చెప్పవచ్చు.



## పౌష్టికాహారంతోనే గర్భిణీలకు ఆరోగ్యం



**పెద్దమండ్యం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

గర్భిణీలకు, బాలింతలకు పౌష్టాకాహారంతోనే ఆరోగ్యం అని పెద్దమండ్యం సూపర్‌వైజర్ నౌజియాబేగం అన్నారు. గురువారం పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా మండలలంలోని రెక్కల కొండపల్లెలోని అంగన్‌వాడి కేంద్రంలో జరిగాయి. బాలింతలకు, గర్భిణీలకు 5సం.లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరిగింది. 6 నెలలు నిండిన పిల్లలకు అనుబంద పౌష్టికాహారం మొదలు పెట్టితల్లిపాలు ఇవ్వాలి. గర్భిణీ అని తెలిసిన వెంటనే ఎఎన్ఎంను సంప్రదించి రక్తహీనతలేకుండా మందులు వాడాలి. మన పరిసరాల్లో లభించే ఆకుకూరలు, పండ్లూ క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. బాలసంజీవని కిట్స్, అంగన్‌వాడిలో ఇచ్చేపాలు పండ్లు, గర్భిణీ తీసుకోవాలని అవగాన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూపిఎస్ పుష్పలత, ఎఎన్ఎం తులసమ్మ, గర్భిణీలు, బాలితలు పాల్గొన్నారు.

## రూ. 3 లక్షలు పలికిన వినాయక లడ్డూ పాట

**చిన్నమండెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**



చిన్నమండెం మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ శ్రీనివాసపురంలో నెలకొల్పిన వినాయక ప్రతిమ వద్ద లడ్డు వేలం వేలంపాటను గురువారం నిర్వహించారు. ఈ వేలంపాటలో వినాయకస్వామి లడ్డును 3 లక్షల రూపాయలకు పాట పాడి ఒర్సు జయచంద్ర దక్కించుకున్నారు. ఒర్సు వెంకటస్వామి చిన్నకుమారుడు జయచంద్ర లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. వినాయక లడ్డును మూడు లక్షల పాటపాడి స్వామి లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి లడ్డును దక్కించుకోవడంతో ఉత్సవ కమిటీ సభ్యులు ఆయన కుటుంబాన్ని ఘనంగా సత్కరించారు. వినాయకస్వామి ఆశీస్సులు జయచంద్ర కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## రూ.71,116 ధర పలికిన గొల్లపల్లి వినాయకుడి లడ్డు

**గాలివీడు, సెప్టెంబర్ 12(ప్రభాతవార్త):**



మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామం గొల్లపల్లిలోని వినాయకుడి నిమజ్జనం సందర్భంగా గురువారం జరిగిన 125 కేజీల లడ్డు వేలంలో రూ.71,116కు మురుగు మల్లిఖార్జునాయుడు, మురుగు చంద్రశేఖర్‌నాయుడు, మురుగు నాగేశ్వర్‌నాయుడు వారి కుటుంబసభ్యులు దక్కించుకున్నారు. అలాగే మండెం పెద్దరెడ్డప్పనాయుడు, మండెం నడిపి రెడ్డప్ప నాయుడు స్వామి వారి చెరుకు గడులు రూ.20 వేలకు దక్కించుకున్నారు. స్వామి వారి పట్టు వస్త్రాలను ఉదారి చిన్న వెంకటమల్లప్పనాయుడు రూ.12 వేలకు దక్కించుకున్నారు. అలాగే వచ్చే ఏడు గణేశునికి వంద కేజీల లడ్డు తయారీకి తుర్ల వెంకటరమణ ముందుకు వచ్చారు. అలాగే భోజనవసతి ఏర్పాటుకు గాను ఉదారి తరుణ్‌కుమార్, ఉదారి చంద్రప్ప, మురుగు చలపతి, పొగుండ్ల సిద్ధయ్య, భీమశేఖర్ ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మురుగు రాజగోపాల్‌నాయుడు, మురుగు వెంకటాద్రినాయుడు, మురుగు చలపతినాయుడు, మురుగు సుధాకర్‌నాయుడు, మురుగు శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా ఘననాధుని నిమజ్జనం

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



వినాయక చవితి పురస్కరించుకొని మండలంలో వాడవాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళల్లో ఘననాదునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి రోజు మద్యాహ్నం సమయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె టౌన్లోను 20 విగ్రహాలు పైగా ఏర్పాటు చేశారు. కాకులవరం మునిరెడ్డిగారిపల్లెకు చెందిన అబ్బవరం ప్రవీణ్‌కుమార్ రెడ్డి(సినిమా హీరో)పీలం భరత్రెడ్డి వినాయకుని లడ్డు 67,100 రూపాయలు వేలంపాటలో దక్కించుకున్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె, పర్వతరెడ్డిగారిపల్లె, దప్పిపల్లె, కోనంపేట బి.యర్రగుడి, కొత్త కోటాలు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను ఆయా గ్రామ చెరువులు కుంటులు, లక్కిరెడ్డిపల్లెకు చెందిన విగ్రహాలను దొరిచెరువులో నిమజ్జనం చేశారు. విగ్రహాలు ఊరేగింపులో కోలాటాలు, డిజే పాటలతో నృత్యప్రదర్శనలు, రంగుకుంకాలు చల్లుకుంటూ ఆనం ఉత్సాహాల మధ్య నిమజ్జనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంభశివ, వెంకటరమణ, జయరాం, రియాజ్, నాగేంద్ర, మహాభూబ్బాష, యువకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని జడ్పి బాలుర హెచ్ఎం వెంకటేశ్వరులు పేర్కొన్నారు. గురువారం స్థానిక జడ్పి బాలుర పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ క్రీడల్లో కస్తూరిగాంధీ విద్యాలయం, ఏపిమోడల్ స్కూల్, స్థానిక జడ్పీ బాలర, బాలికల, దేవళంపల్లె, జాంద్రపల్లె, పాఠశాలల బాల, బాలికలు పాల్గొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్, యోగ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల్లో జడ్పీ పాఠశాల (బాలురు) విద్యార్థులు అండర్ 17 విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ క్రీడల్లో విన్నర్స్ గెలిచారు. అలాగే ఏపిమోడల్ స్కూల్, జాంద్రపల్లె, దేవళం పల్లె, కేజీబివి పాఠశాలలు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో రన్నర్స్‌గా మిగిలారు. కస్తూరిభా గాంధీ విద్యాలయం బాలికలు అండర్ 14లో ఖోబోలో విన్నర్గా గెలిచారు. ఈ కార్యక్రమంలో పిటీలు సుజాత, రాజ్యలక్ష్మి, సోమశేఖరా నాయక్, చక్రపాణి, షర్మిళ, ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన డిఐజీ

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**



పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌ను గురవారం కర్నూలు రేంజ్ డిఐజీ ప్రవీణ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులకు జరుగుతున్న పరిణామాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే పోలీసు నిఘా పెంచి ఎలాంటి చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్య క్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి, కలసపాడు ఎస్ఐ చిరంజీవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**బద్వేలు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**



జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఉత్తర్వుల మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె ఎస్టీ కాలనీలో గురువారం గంజాయి విక్రయిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమార్‌లు తెలిపారు. వీరిలో బి.కోడూరు మండలానికి చెందిన ఒరుగంటి నరసింహులు, అల్లూరి సీతారామరాజు జిల్లా, వంతెవాండ్లపల్లె గ్రామానికి చెందిన గమెల్ల కామేశ్వరరావు, మూర్ల చంటిబాబు, బద్వేలు టౌన్‌కు చెందిన తిరుపతి, పొదిలి రాంబాబులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వీరి వద్ద నుంచి సుమారు 5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.